## క్లుప్తంగా

### కూరెళ్లకు సన్మానం



కూరెళ్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట: పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించారు. గురువారం వెల్లంకి గ్రామంలోని ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. కూరెళ్లకు పద్మశ్రీ రావడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈనెల 19న గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించే సాహిత్య సభకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తూ కూరెళ్ల ఆహ్వానపత్రికను అందజేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి మాజీసర్పంచ్‌లు పున్న నారసింహ, నర్సింహాచారి తదితరులున్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిటౌన్: దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సక్షేమ పథకాలు కొనసాగిస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి అన్నారు. గురువారం దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, జెడ్పీటీసీ బీరుమల్లయ్య పాల్గొన్నారు.

### అసెంబ్లీలో మోత్కూరు సమస్యలపై ప్రస్తావన

మోత్కూరు: మోత్కూరు మండలానికి చెందిన సమస్యలపై గురువారం అసెంబ్లీ సమావేశాల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రస్తావించారు. మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకలకు పెంచి, పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా మోత్కూరులో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని తెలిపారు.

### రాజమాత ఫౌండేషన్‌కు ఉత్తమ అవార్డు

మోత్కూరు: వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన శ్రీ రాజమాత ఫౌండేషన్‌కు బెస్ట్ ఫౌండేషన్ అవార్డు దక్కింది. నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎమర్జింగ్ భారత్ కాన్సలేవ్ ప్రెసిడెంట్ గుంజాన్ మెహతా చేతుల మీదుగా గురువారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. అదేవిధంగా బెస్ట్ సోషల్ వర్కర్‌గా ఉపాధ్యక్షుడు మనోజ్‌రెడ్డి అవార్డు పొందారు.

### బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీశివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావనాఋషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత, కార్యదర్శి వనం హరికృష్ణ, కోశాధికారి సుంచు రాజు, సాంస్కృతిక కార్యదర్శి గోశిక పూర్ణచందర్, సభ్యులు రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్దన్, నోముల శ్రీలత పాల్గొన్నారు.

### దాడిని ఖండిస్తున్నాం

భువనగిరి: జన్వాడలోని మైనార్టీ, దళితులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల పాండు అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాసాని మహేందర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బట్టు రాంచంద్రయ్య, కార్మికుల విభాగం అధ్యక్షుడు బొల్లేపల్లి అనిల్ కుమార్, నాయకులు గందమల్ల లింగస్వామి, కృష్ణగౌడ్, శ్రీకాంత్, లావణ్య పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో నూతనంగా చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు చింతల వెంకట్‌రెడ్డి, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల సతీష్, కాంశెట్టి భాస్కర్, సుర్వి నర్సింహ, మొగుదాల రమేష్, రావుల స్వామి, పల్చం సత్యం పాల్గొన్నారు.

### స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

# ప్రజల మనిషి ధర్మభిక్షం

భూదాన్‌పోచంపల్లి: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రముఖ స్వాతంత్రయోధుడు ధర్మభిక్షం పేరు పెట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. అనంతరం జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో గోద శ్రీరాములు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి గోడల్ల నాగభూషణ్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు యాదయ్య, నాయకులు సుర్కంటి సాయిరెడ్డి, మిర్యాల కృష్ణమూర్తి, వలందాస్ సోమయ్య, వంగరి నర్సింహ, కంసాని యాదగిరి, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు



యాదగిరిగుట్టలో ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేస్తున్న కళ్లెం కృష్ణ తదితరులు



సంస్థాన్ నారాయణపురంలో ధర్మభిక్షం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**సీపీఐ కార్యాలయంలో..**

యాదగిరిగుట్ట: ధర్మభిక్షం ప్రజల మనిషి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణగౌడ్, బండి జంగమ్మ అన్నారు. గురువారం ధర్మభిక్షం జయంతిని యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, మాటూరి మల్లయ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఆరె పుష్ప, మద్దూరి భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి తదితరులున్నారు.

**గౌడ సంఘం ఆధ్వర్యంలో..**

చౌటుప్పల్: చౌటుప్పల్‌లో గురువారం ధర్మభిక్షం జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా తంగడపల్లి చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బత్తుల లక్ష్మయ్య, తొర్పునూరి వెంకటేష్, ఊడుగు శ్రీనివాస్, శివగోని వెంకటేష్, ఊడుగు మల్లేష్, ఉష్కాగుల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, బొంగు రమేష్, రాజపేట అశోక్, ఓరుగంటి మహేందర్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ల సతీష్, అంతటి బాలరాజు, సుర్వి నర్సింహ, మొగుదాల రమేష్, ఇస్తారి పాల్గొన్నారు.

**ధర్మభిక్షం పోరాటం మరువలేనిది**

రామన్నపేట: ధర్మభిక్షం పోరాటాలు మరువలేనివని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. గురువారం ధర్మభిక్షం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఊట్కూరు నర్సింహ, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, లగ్గోని యాదయ్య, రచ్చ యాదగిరి, బత్తుల సత్యనారాయణ, బావండ్లపల్లి బాలరాజు, వీరమల్ల లక్ష్మీనారాయణ, భూపతి నర్సింహ, చెరుకు శివరాజ్, వీరమల్ల అంజయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఘనంగా ధర్మభిక్షం జయంతి**

ఆత్మకూరు(ఎం): మాజీ పార్లమెంట్ సభ్యుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని రాములు, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథగౌడ్, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా రహీంఖాన్‌పేటలో నిర్వహించిన ధర్మభిక్షం జయంతిలో లక్ష్మీనర్సయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం బొమ్మగాని ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ టౌన్ కార్యదర్శి శ్రీనివాస్, కిష్టయ్య, నాగమణి, లక్ష్మి, జానమ్మ, వాసు పాల్గొన్నారు.

**ధర్మభిక్షం ఆశయాలను సాధించాలి**

మోత్కూరు: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ భిక్షం ఆశయాల సాధనకు పని చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మండల కేంద్రంలోని కేఆర్ భవన్‌లో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, మొడెళ్ల కృష్ణ, అన్నెపు కృష్ణ, లక్ష్మీనర్సయ్య, మత్స్యగిరి పాల్గొన్నారు.

**ట్యాంక్‌బండ్‌పై ధర్మభిక్షం విగ్రహాన్ని పెట్టాలి**

సంస్థాన్ నారాయణపురం: మాజీ ఎంపీ ధర్మభిక్షం విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంస్థాన్ నారాయణపురంలో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నీళ్ల గాలయ్య, రాపర్తి కరుణాకర్, మొగుదాల సత్తయ్య, పాలకూర్ల యాదయ్య(సూర్య), సతీష్, యాదయ్య, లింగస్వామి, ముత్యాలు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట: గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంతోపాటు సిరిపురం వెల్లంకి గ్రామాల్లో రూ.40లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల రూపురేఖలు మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకు రావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిణీచంద్రశేఖర్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బడుగు రమేష్ మాజీసర్పంచ్ గోదాసు శిరీషాపృధ్వీరాజ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న నారసింహ, పున్న రమేష్, తాటిపాముల శేఖర్‌గౌడ్, కట్ట దశరథరెడ్డి, అయిటిపాముల పెద్దులు, ఎండీ జమీరొద్దిన్, ఎస్. నర్సిరెడ్డి పాల్గొన్నారు.



రామన్నపేట: వెల్లంకిలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

## సమ్మెను జయప్రదం చేయాలని వినతి

భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా.. శుక్రవారం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు, ప్రజలు, రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలపై గురువారం కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. వారిలో ప్రభుత్వ కార్యాలయాల స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, జిల్లా కోశాధికారి తేజ, జిల్లా నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్: కార్మికులపై మతతత్వ విధానాలు తీసుకొస్తూ కార్మికులను ఐక్యం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ఆరోపించారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మున్సిపాలిటీ కార్మికులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పూదరి రామచందర్, బట్టు కొండయ్య, బాబు, కృష్ణ, భిక్షపతి, వరమ్మ, యాదమ్మ, బాల నరసింహ ఉన్నారు.

భువనగిరి రూరల్: మోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ కోరారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సీపీఎం మండల కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

వలిగొండ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపుఇచ్చారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పోలెపాక యాదయ్య, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగె సుదర్శన్, చొప్పరి వెంకటేశం, పారుపల్లి నరసింహ, మచ్చ గిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం గురువారం చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.12.32కోట్లు అంచనా కాగా.. రూ.12.17కోట్లు వ్యయంగా తీర్మానం చేశారు. అదేవిధంగా ఇతర పద్దుల ద్వారా రూ.49.60కోట్లు ఆదాయంగా, రూ.49.45 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించారు. సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వరనాయక్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**బహిష్కరించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు**

ప్రత్యేక బడ్జెట్ సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు బహిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులపై తమకు సమాచారం ఇవ్వకుండా అవమానిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని బహిష్కరించిన వారిలో ఫ్లోర్‌లీడర్ ఎండీ బాబాషరీఫ్, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, బొడిగె అరుణ, బత్తుల రాజ్యలక్ష్మి, తదితరులున్నారు.

## గిరిజనుల బతుకులు మార్చిన మహనీయుడు



బీబీనగర్: సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గిరిజన నాయకులు



తుర్కపల్లిలోని పెద్దతండాలో సంత్ సేవాలాల్ జయంతి నిర్వహిస్తున్న నాయకులు

బొమ్మలరామారం: గిరిజనుల బతుకులు మార్చిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. చౌరస్తా వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం తిరుమలనాథ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని రెడ్డినాయక్ తండాకు చెందిన బంజారా ప్రజలు గురువారం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజి నాయక్, భూక్య రఘు నాయక్, రాంజి నాయక్, రమేష్‌నాయక్, బాలు, సక్రు, కునుసోతు, నందా, సురేష్, ప్రవీణ్, వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం బీబీనగర్ మండలం గుర్రాలదండి పరిధిలోని కొత్తతండా, పెద్దపలుగు తండాల్లో అయన చిత్ర పటానికి గిరిజనులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన నాయకులు చంద్రబాను నాయక్, శంకర్‌నాయక్, చందర్, బిచ్యా, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని పెద్దతండాలో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మోహన్‌బాబునాయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, మాజీ సర్పంచ్ బాబునాయక్, నాయకులు మల్లేశ్‌నాయక్, రాములు, సోమ్లా, చంద్రు, దేవు, బిచ్చ, శ్రీనివాస్, సురేశ్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను గురువారం సంస్థాన్‌నారాయణపురం మండలంలోని వెంకబావితండాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ అభినవ్, మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్, పంచాయతీ కార్యదర్శి చాంద్‌పాషా, మోత్య, సక్రం, రవి, దఱుకు, రామ్‌కోటి, రాంరెడ్డి, దినేష్ తదితరులున్నారు.

## పారిశుద్ధ్యంపై గ్రామ సభలు



ఆత్మకూరు(ఎం): టి. రేపాకలో పారిశుద్ధ్య కార్మికుడిని సన్మానిస్తున్న అధికారులు



యాదగిరిగుట్ట రూరల్: చొల్లేరులో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న జెడ్పీటీసీ అనురాధ

భూదాన్‌పోచంపల్లి: గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని దోతిగూడెంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా జగత్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా గ్రామ సభలతో ముగింపు సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన పనులపై సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ సీహెచ్.శ్రీనివాస్, ఎంఆర్‌ఓ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధ, ప్రత్యేక అధికారులు, ఎంపీపీ నరాల నిర్మల, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సామల వెంకటేశం, గునుగుంట్ల కల్పన, ఉడుత శారధ, రాంపల్లి కష్ణ, పాశం శివానంద్, పక్కీరు కొండల్‌రెడ్డి, కంచి లలిత, కంచి మల్లయ్య, నానెం కష్ణ, కడమంచి ప్రభాకర్, ఎలిమినేటి కృష్టారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు ముగిసిన సందర్భంగా గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఐబీ డీఈ సునిల్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్ పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం**

సంస్థాన్ నారాయణపురం: పారిశుద్ధ్య కార్యక్రమాల ముగింపు సందర్భంగా గురువారం సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

**ముగిసిన పారిశుద్ధ్య వారోత్సవాలు**

గుండాల: గుండాల మండలంలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రంలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. వారం రోజులుగా గ్రామాల్లో చేపట్టిన ప్రగతిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి**

రాజాపేట: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎంపీడీఓ నాగవేణి అన్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాజాపేట మండలంలోని నాథపురం, రాజాపేట, రేణికుంట తదితర గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీటీసీలు బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, బొద్దుల మౌనిక నాగేష్‌తోపాటు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు, నాయకులు బింగి రమేష్, బల్ల యాదేష్, కటుకం గణేష్, ప్రశాంత్, రాంగాళ్ల కృష్ణ, బూర్గు నర్సిరెడ్డి, నాగపురి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరు, మహబూబ్‌పేట, మల్లిగూడెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, మాజీ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, ఆరె స్వరూప, గడ్డం యాదయ్య పాల్గొన్నారు,

**పారిశుద్ధ్య వారోత్సవ గ్రామసభలు**

మోటకొండూర్: ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీఓ కిషన్, డీటీ సురేష్, కార్యదర్శులు నందాల సాయి, కొక్కల శ్రీనివాస్, భూమండ్ల స్వాతి, బాల్ద భవాని, చిన్ను సోఫియా, కోటేశ్వర్ గౌడ్ తదితరులున్నారు.

**మాజీ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం**

అడ్డగూడూరు: ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం తాజా మాజీ పాలకవర్గాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్ జోజి, ఉపసర్పంచ్ మందుల లక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట: భువనగిరిలో ఈ నెల 19వ తేదీన నిర్వహించే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పార్లమెంటరీ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ కోరారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి మాదిగలను సమాయత్తం చేసేందుకు భువనగిరిలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యులు శంకర్, నాయకులు బూడిద జానీ, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, మండల అధ్యక్షులు ప్రేమ్, నవీన్, సురేష్, కరుణాకర్, కుమార్ ఉన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



శిక్షణ సర్టిఫికెట్‌లు అందుకుంటున్న మహిళలు

చౌటుప్పల్ : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఉషా కంపెనీ డిప్యూటీ మేనేజర్ రాజ్‌కుమార్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తొమ్మిదిరోజులుగా ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ గురువారం ముగిసింది. ఎంపిక చేసిన పదిమంది మహిళలు కుట్టు మిషన్ స్కిల్స్‌తో పాటు లైఫ్ స్కిల్స్, మిషన్ రిపేరింగ్‌లో శిక్షణ పొందారు. వీరికి ఉచితంగా ఉషా కంపెనీ కుట్టు మిషన్, పుస్తకాలు, మెటీరియల్, శిక్షణ సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో కేపీ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణప్రసాద్ రిటైర్డ్ ఐపీఎస్, ఫౌండేషన్ సిబ్బంది శశికుమార్, ట్రైనర్ షరీఫ్‌ఉన్నిసా, షార్ప్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ నర్సింహాచారి పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదం

ఆత్మకూరు(ఎం): విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని ఎంపీపీ తండ మంగమ్మ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో విక్టోరి షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో జీఈసీఓ రాధ, మాజీ జీఈసీఓ నిర్మల, నోడల్ అధికారి స్వామి, ఎంపీటీసీ యాస కవిత, అరవిందరాయుడు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**గోదావరి జలాలను సాధించుకోవాలి**

చౌటుప్పల్: చౌటుప్పల్ ప్రాంతానికి గోదావరి జలాలను సాధించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటికీ సీపీఎం విరాళాల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగదేవి సైదులు, గడ్డం వెంకటేష్, చీరిక సంజీవరెడ్డి, అంతటి అశోక్, చీరిక అలివేలు, శ్రీకాంత్, భగత్ పాల్గొన్నారు.

**వరల్డ్ సోషల్ ఫోరం సభలో మోటకొండూర్ వాసి**

మోటకొండూర్: నేపాల్ రాజధాని ఖాట్మాండ్‌లో నిర్వహించిన వరల్డ్ సోషల్ ఫోరం సభలో గురువారం మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక ఉద్యమ నాయకుడు సురపంగ శివలింగం పాల్గొన్నారు. సభలో వివక్ష, దళిత, ఆదివాసీ, మైనార్టీ, మహిళ, పిల్లల హక్కులు, రైతు సమస్యలు, జల్ జంగ్ జమీన్, ఫారెస్ట్ రైట్స్, హింసకు వ్యతిరేకంగా చర్చలు జరగనున్నాయి.

**ఆత్మకూరు వాసికి ఉత్తమ సేవా అవార్డు**

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బట్టు సుధాకర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ భాషా సేవా అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అస్తిత్వం సంస్థ రాష్ట్ర స్థాయి పురస్కారాల ప్రదానం-2024లో భాగంగా బట్టు సుధాకర్‌ను ఎంపిక చేశారు. అవార్డును ఈ నెల 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో ప్రదానం చేయనున్నారు.

**బాధ్యతల స్వీకరణ**

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) తహసీల్దార్‌గా రవి కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ అండాలు జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు.

**ఏఎస్ఐగా పదోన్నతి**

తుర్కపల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ లతీఫ్ ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

**రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

భువనగిరి రూరల్: పట్టణ పరిధిలోని రాయగిరి వద్ద గల సహోదయ అనాథ వృద్ధాశ్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మొబైల్ మెడికేర్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్ల జయశ్రీ వైద్య బృందం 47 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజి, సభ్యులు ఎస్వీ ఉపేందర్, స్పందన, వివేక్ పాల్గొన్నారు.

**ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి**

భూదాన్‌పోచంపల్లి: డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌టీయూఎఫ్) జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ అన్నారు. గురువారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన టీఎస్‌టీయూఎఫ్ మండల కమిటీ ఎన్నికలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి**

మోత్కూరు: నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేషన్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు మండల కేంద్రంలోని కేఆర్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, మచ్చ వినయ్, వంశీ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

**మానసిక ఒత్తిడిపై అవగాహన**

అడ్డగూడూరు: విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావొద్దని మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం అడ్డగూడూరు మండలం మంగమ్మగూడెంలోని సాంఘిక గురుకుల పాఠశాల, కంచనపల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన ఆహారం, పరిశుభ్రతపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రూప, సరిత, పీహెచ్ఎన్ శారద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**మానసిక ఒత్తిడికి గురికావొద్దు**

మోటకొండూర్: విద్యార్థులు చదువుపై మానసికంగా ఒత్తిడికి గురి కావొద్దని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్ అన్నారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఒత్తిడిని అధిగమించటానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, కృష్ణవేణి, ప్రవీణ్‌కుమార్, టీచర్స్ పాల్గొన్నారు.

**లక్ష బిల్వార్చన**

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ శివపంచాయతన యజ్ఞం, నవగ్రహ పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు పాల్గొన్నారు.